

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
## గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 7 జనవరి 2026 పేజీలు 10


అక్రమ నల్లా కనెక్షన్‌దారులపై
## ఎఫ్ఐఆర్ నమోదు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాలతో అక్రమ నల్లా కనెక్షన్ దారులపై విజిలెన్స్ అధికారులు కొరడా ఝుళిపించారు. జల మండలి సరఫరా చేస్తున్న పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన పందొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం. 6 (ఎస్ ఆర్ నగర్), తట్టిఖనా సెక్షన్ పరిధిలో ఇటీవల జిహెచ్ఎంసీ నూతన రోడ్డు నిర్మాణం చేపట్టింది.

మిగతా 2లో

## వామ్మో! చైనా మాంజా...

### ఎవరిని ఏమేరకు గాయాలపాలు చేస్తోందో....!

- చైనా మాంజామీద ఉక్కుపాదం మోపిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్....
- చైనా మాంజా వాడకంపై బస్తీలో అవగాహన కల్పిస్తున్న పాత నగరం పోలీసులు....
- చైనా మాంజా గాయాలనుంచి బయటపడాలంటే తప్పని సరిగ్గా హెల్మెట్ ధరించవల్సిందే.....!




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగలో పతంగులు,చైనా మాంజాలు కీలక పాత్రను పోషిస్తున్నాయి. అయితే ఈ పండుగలో చైనా మాంజామీద నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, చైనా మాంజాను అమ్మేవారిమీద మిగతా 2లో

# సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- ఉద్యమకారులు, ఉద్యోగులు, ప్రజా, కుల సంఘాలు, యూనివర్సిటీ విద్యార్థులు, వివిధ సంఘాల మద్దతు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉందని ఉద్యమ కారుల జేఏసీ నాయకులు,ప్రజా సంఘాలు, ఉద్యోగ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం బంజా రాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాల యంలో కవితని కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆమెకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో మిగతా 2లో



### అక్రమ నల్లా కనెక్షన్‌దారులపై
# ఎఫ్ఐఆర్ నమోదు




**మొదటిపేజీ తరువాయి...** ఇదే అదునుగా... కాలనీ చెందిన పందొమ్మిది మంది అధికారుల అనుమతులు లేకుండా వారే స్వంతంగా మొత్తం 19 అక్రమ నల్లా కనెక్షన్ తీసుకున్నారు.

ఈ విషయాన్ని గుర్తించిన జలమండలి విజిలెన్స్ విభాగం ఎండీ సూచనలతో అక్రమ నల్లా కనెక్షన్‌ను తొలగించడంతో పాటు అక్రమ కనెక్షన్ తీసుకున్న 19 మందిపై కేసు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్లు తీసుకుంటే.. క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా, సీవరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే.. జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100, 9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వగలరు.

## సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం

**మొదటిపేజీ తరువాయి...** జాగృతి కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, ఉద్యమకారులు తరలి వచ్చారు. జై కవితక్క అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత అభివాదం చేసి ధన్యవాదాలు తెలిపారు.

ఆమె ఆధ్వర్యంలో రాబోయే పార్టీకి మా మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. సింగరేణి కార్మికులు, హెచ్ఎంఎస్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి మలి దశ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు,కుల సంఘాల నాయకుల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కవితని కలిసిన వారిలో ఉన్నారు. మీ పార్టీ ద్వారా తెలంగాణ లో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్న నమ్మకం ఉందని వారు కవిత అన్నారు.ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం పెట్టి ఇంత దూర వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిరంతరం తన పోరాటం ఉంటుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో నడిచే తమకు అందరూ మద్దతివ్వాలని కోరారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం మసీద్ బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదర్ నగర్ డివిజన్ సీనియర్ బీజేపీ నాయకులు వీరు యాదవ్, కార్యకర్తలతో పాటు హైదర్ నగర్ డివిజన్‌కు చెందిన అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ ని శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, బాబు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వామ్మో! చైనా మాంజా...



**మొదటిపేజీ తరువాయి...** ఉక్కుపాదం మోపేందుకు నగర పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక ఆదేశాలు జారీచేయడంతో, పాత నగరంతోపాటు ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలో స్థానిక పోలీసులు చైనా మాంజామీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. అంతేగాక, ఈ చైనా మాంజావల్ల కలిగే ప్రమాదాలు,మూగ ప్రాణులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్థానిక ప్రజలకు,పతంగులను అమ్మే వ్యాపారులకు పలు మూగ ప్రాణులను పరిరక్షించే స్వచ్ఛంధ సంస్థలు,స్థానిక పోలీసులుకల్సి తగిన అవగాహన కలిగిస్తున్నారు. చైనా మాంజా ప్రమాదంనుంచి బయటపడాలంటే తప్పని సరిగ్గా తలకు హెల్మేట్ ధరించవల్సిందే. లేకపోతే, ఆకస్మాత్తుగా ఆకాశంనుంచి తెగిపోయిన పతంగులకు చైనా మాంజా ఒక్కసారిగా వాహనాదారులకు,పాదచారుల మెడలకు తగిలితే, కొంతమేరకు ప్రమాదాలకు గురికావల్సిందే. ఏ వ్యాపారి అయినా చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు తెలిస్తే,వారి తాట తీస్తామని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా పతంగుల తయారికి,చైనా మాంజా అమ్మకాలకు ప్రధాన కేంద్రంగా పేరుగాంచిన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధూల్‌పేట్ పరిసరాల్లోసైతం స్థానిక పోలీసులు పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. అదేవిధంగా పాత బస్తీలోకూడ చైనా మాంజా అమ్మకాలపై స్థానిక పోలీసులు పూర్తి స్థాయిలో తమవంతు దృష్టిని కేంద్రీకరించి, తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వస్తే చాలు మూగ ప్రాణులలు భయపడవల్సిన దుస్థితి నెలకుంటుంది. ఏందుకంటే, ఈ పండుగ వేళలో చాలా మంది చైనా మాంజాపట్ల ఎంతో ఆసక్తి కనబర్చి,ఎట్టి పరిస్థితుల్లో, తాము ఏగిరించే పతంగులు బాగా ఏగిరి,ఆకాశంలో ఏగిరే ఇతర పతంగులను కత్తిరించి ఓడించాలంటే అందుకు చైనా మాంజాయే తగిన ఔషధం కావడంతో చిన్నారులనుంచి యువకులు చైనా మాంజామీద వీపరీతమైన మోజు పెట్టుకుంటారు. అయితే ఈ చైనా మాంజా మాత్రం అటు మూగ ప్రాణుల పాలిట శాపంగా, వాహనదారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. అయితే చైనా మాంజా అమ్మకాలపై మంగళ్‌హాట్ పోలీసులుసైతం పంజా విసురుతున్నారు. ప్రతి ఏటా డిసెంబర్ నెల క్రిస్మస్ హాలిడేస్‌నుంచి ప్రారంభం అయ్యే పతంగులను ఏగురవేసే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. దీంతో పతంగులను ఏగురవేసేవారు అప్పటినుంచే గుట్టుచప్పుడు కాకుండా చైనా మాంజాను కొనుగోలు చేసుకుని రహాస్యంగా దాచిపెడుతుంటారు. వాస్తవానికి చైనా మాంజాను నగరంలోనే గుట్టుచప్పుడు కాకుండా మాంజాను అమ్ముతుంటారు. నగర పోలీసులు చైనా మాంజాపై గట్టీ నిఘాను ఉంచడంతో, అమ్మకందారులు తమకు తెలిసిన వారికే అధిక ధరకు రహాస్యంగా చైనా మాంజాను అమ్ముతుంటారు. గత ఏడాది చైనా మాంజాపై నగర టాస్క్‌ఫోర్స్‌లు దాడులు నిర్వహించి, ఏందరినో అదుపులోకి తీసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులందరు అసెంబ్లీ బందోబస్తు డ్యూటీలో ఉండడంతో, పాత నగరంలో చైనా మాంజా అమ్మకాలు రహాస్యంగా కొనసాగుతున్నట్లు తెలిసింది. నగర పోలీసు యంత్రాంగం ఏన్ని చర్యలు తీసుకున్నప్పటికి,పతంగులను ఏగురవేసేవారి చేతిలో తప్పని సరిగ్గా కొంత మేరకైనా చైనా మాంజా దర్శనం ఇస్తుందనడంలో ఏలాంటి సందేహంలేదు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే అత్యధికంగా పతంగుల,మంజా తయారి కొనసాగుతుంది. అంతేగాక చైనా మాంజానుకూడ ఇతర ప్రాంతాలనుంచి రహాస్యంగా కొనుగోలు చేసుకుని,నగరంలో చైనా మాంజాను అధిక ధరకు అమ్ముతుంటారు. అయితే ఈ చైనా మాంజా ఏమాత్రం పతంగులను ఏగురవేసే వ్యక్తులు తొందరపాటులో మాంజాను చేతితో గుంజితే,చేతులకు గాట్లు పడడం,రక్తం కారడం ఖాయం. ఈ చైనా మాంజా ఏంతటి ప్రమాదకరంగా మారిందంటే,ఆశాశంలో ఏగురుతున్న పక్షులు అనుకోకుండా చైనా మాంజాతో గాలి పటాన్ని ఏగురవేస్తున్న చైనా మాంజాను పొరపాటున తాకితేచాలు తీవ్రంగా రక్తం కారడం,గిలగిల కొట్టుకుని నేలమీద పడి తీవ్ర గాయాలకు గురికావడం, లేదా మరణించడంవంటి సంఘటనలు చోటుచేసుకుంటుంది. అంతేగాక ఈ చైనా మాంజా కేవలం పక్షులకేకాదు సుమా..... వాహానాదారులకు,బాటసారుల పాలిట శాపంగా మారింది. ఏందుకంటారా.... ఏవరైతే పతంగులను ఏగురవేస్తారో, వారు పతంగికి ముందు వరుసలో ప్రత్యేకంగా చైనా మాంజాను రెండు,మూడు,నాలుగు ఫీటీల మేరకు జతచేసి, మిగతా దారాన్ని మామూలు దారాన్ని జోడించి, పతంగులను ఏగురవేస్తుంటారు. అయితే,ఏప్పుడైతే ఆకాశంలో ఏగురుతున్న పతంగి తెగిపోతుందో, దానిముందు వరుసలోనున్న చైనా మాంజా ఒక్కసారిగా ఆకాశం పైనుంచి నేలమీదకు వంకర,టింకరగా రాలిపోతూ, ఈ దారిలో రాకపోకలు కొనసాగించే వాహానాదారులకు,పాదాచారులకు అనుకోకుండా మెడ భాగం, కాళ్ళకు,చేతులకు చుట్టుకోవడంతో,శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవుతుంటాయి. ఇంతటి ప్రమాదకరమైన చైనా మాంజాను,పోలీసులు గట్టీగా హెచ్చరికలు జారీచేసిన,దాడులు నిర్వహించి, అరెస్టు చేసినప్పటికి,ప్రతి ఏటా దసరా,దీపావళి, క్రిస్మస్,సంక్రాంతి పండుగ సీజన్‌లోనే అధికంగా చైనా మాంజా అమ్మకాలు కొనసాగుతాయి. ప్రధానంగా దసరా,దీపావళి సమయంలో పతంగులను ఏగుర వేయడం కనిపిస్తోంది. అప్పట్లోకూడా పతంగులను ఏగురవేసేవారు చైనా మాంజా అంటే తెలియదు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యాపారులు అధిక లాభంకోసం ఇతర ప్రాంతాలనుంచి భారీ చైనా మాంజాను కొనుగోలుచేసి, వీటిని జంట నగరంలో తప్పని సరిగ్గా చైనా మాంజాను వినియోగించి, పతంగులను ఏగురవేస్తుంటారు. ఇదిలా ఉండగా మంగళ్‌హాట్ పోలీసులు మంగళవారం ప్రత్యేకంగా చైనా మాంజా అమ్మకాలపై జాలి హనుమాన్ ప్రాంతంలో ఓ బ్యానర్‌ను కట్టి, పతంగుల కొనుగోలుకు వచ్చే వారికి చైనా మాంజావల్ల కలిగే ప్రమాదాల గురించి, ప్రత్యేకంగా గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్,మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్,డి.ఐ. మహేందర్,,ఎస్.ఐ.లు,పోలీసులుకల్సి తగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే వివిధ స్వచ్ఛంధ సంస్థలు,వివిధ శాఖల వారితో సమన్వయం చేసుకుని,చైనా మాంజామీద ఉక్కుపాదం మోపేవిధంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ చైనా మాంజా అమ్మకాలమీద ఉక్కుపాదం మోపుతున్నట్లు,అందుకు తమ కిందిస్థాయి పోలీసు అధికారులకు తగిన దిశ,నిర్దేశం చేశారు. మొత్తానికి ఈసారి సంక్రాంతి పండులో

చైనా మాంజా అమ్మకాలపై నగర పోలీసు యంత్రాంగం ఏవిధంగా కట్టడి చేస్తోందో అంతవరకు వేచిచూడాలి. ఏది ఏమైనా గుట్టు చప్పుడుగా కొనుగోలుచేసిన చైనా మాంజా ఏన్ని మూగ ప్రాణులను బలిగొంటుందో,గాయాలకు గురిచేస్తుందో, ఏంతమంది వాహదారులను,పాదచారులను గాయాలకు గురిచేస్తోంది సంక్రాంతి పండుగవరకు వేచిచూడవల్సిందే.!

# కమర్షియల్ కుట్ర

- గృహ నిర్మాణ అనుమతులతో వాణిజ్య భవనాలు
- కేపిహెచ్‌బిలో విచ్చలవిడి అక్రమ నిర్మాణాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: మూసాపేట్ సర్కిల్ పరిధిలోని గృహ నిర్మాణ అనుమతులు తీసుకుని వాణిజ్య భవనాలు నిర్మించడం కేపిహెచ్‌బి పరిధిలో బహిరంగ రహస్యంగా మారింది. రెసిడెన్షియల్ అనుమతులతో షట్టర్లు ఏర్పాటు చేసి వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తూ బిల్డర్లు కోట్ల రూపాయల దందాకు తెరలేపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లలోనూ ఎక్కడ చూసినా నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య భవనాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ టూ అనుమతులు తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించడం, సెట్‌బ్యాక్ నిబంధనలను పూర్తిగా విస్మరించడం పరిపాటిగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సెట్‌బ్యాక్ లేదు పార్కింగ్ జాడ లేదు

వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న ఈ భవనాల్లో కనీస పార్కింగ్ సౌకర్యం కూడా లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. రోడ్లపై వాహనాలను నిలిపివేయాల్సి రావడంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ దశలోనే అడ్డుకోవాల్సిన అధికారులు మౌనం



అక్రమ నిర్మాణాలను నిర్మాణ దశలోనే నిలిపివేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం చేతులు ముడుచుకుని కూర్చున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు బిల్డర్లు టౌన్ ప్లానింగ్ సిబ్బందిని మేనేజ్ చేసి ముందుగానే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అమ్ముడుపోయిన అధికారులపై తీవ్ర ఆరోపణలు

టౌన్ ప్లానింగ్ చైన్‌మెన్, న్యాకు ఇంజనీర్ల వరకు వసూళ్ల వ్యవహారం నడుస్తోందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఎస్ఎఫ్‌టి ప్రాతిపదికన డబ్బులు వసూలు చేసి అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కమిషనర్ జోక్యం కోరుతున్న ప్రజలు అక్రమ నిర్మాణాల కట్టడిలో పూర్తిగా విఫలమవుతున్న టౌన్ ప్లానింగ్ విభాగాన్ని గాడిలో పెట్టేందుకు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# రేషన్ షాపును ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జీహెచ్ఎంసి జవహర్‌గర్ సర్కిల్ వికలాంగుల కాలనీలోని డబుల్ బెడ్ రూం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు తొటకూర వజ్రేష్‌యాదవ్ పట్టణ శాఖ అధ్యక్షులు మల్లేపూ శ్రీకాంత్‌యాదవ్, మాజీ మేయర్ దొంతగాని శాంతి గౌడ్, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, పలువురు నాయకులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. అర్హులైన వారికి నిత్యవసర సరుకులు చౌక ధరలకు అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. నూతన రేషన్ దుకానాన్ని స్థానికంగా ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వినియోగదారులకు రేషన్ డీలర్లు సరైన సమయంలో సక్రమంగా






సరుకులు అందజేయకపోతే తన దృష్టికి తీసుకరావాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, యాజీ కార్పోరేటర్ గౌడుగు వేణుముదిరాజ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, కాయిత రాజుయాదవ్, గజ్వేల్ శంకర్ , నంగునూరి అశోక్‌కుమార్, బల్లి శ్రీనివాస్, సంగారెడ్డి మనోధర్‌రెడ్డి, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, దయాకర్, యాకచారి, మల్లేష్, చంద్రశేఖర్, కాలేషా, విజయ్, శ్రీనివాస్, రజిత గోపాల్, అనంతలక్ష్మి, సుగుణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పోటీలలో విద్యార్థులు ముందుండాలి

### –రవిప్రసాద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంసద్ ఖేల్ మహోత్సవం క్రీడా పోటీలలో విద్యార్థులు ముందుండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. అర్హులైన విద్యార్థుల యొక్క వివరాలు సేకరించేందుకు బౌద్ధనగర్ డివిజన్ లోని వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను విద్యార్థులను కలిసి ఆటల పోటీలలో ఎవరికి ఏ ఆటలో ప్రావీణ్యం ఉందో ఆ యొక్క ఆటలు గూర్చి వివిస్తూ నమోదు పత్రాలను పాఠశాల యొక్క ఉపాధ్యాయులకు అందజేసి క్రీడల యొక్క జట్టులను నియమించుకొని జట్టుల యొక్క రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం వారిని ఆటల పోటీలలో తీసుకోవడం జరుగుతుందని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంటక చైతన్య, కొమరయ్య, సుబ్బారావు, ప్రమోద్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళవారం మసీదు బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలు డివిజన్ల నుంచి అభిమానులు, పార్టీ నేతలు హాజరై బిక్షపతి యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ పారిశుద్ధ్య కార్మికులకు, పేదవారికి చీరల పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన వేడుకలు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, రవీందర్ రావు, బుచ్చిరెడ్డి, వసంత్ యాదవ్, నరసింహ యాదవ్, అనంతరెడ్డి, సోందాస్, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, ఆంజనేయులు సాగర్, దేశాల్, సీతారామరాజు, ఓబుల్ రెడ్డి, మహిళా నాయకులు పద్మ ,కవిత, విజయలక్ష్మి ,స్రవంతి సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు నానక్‌రామ్‌గూడ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ ఆధ్వర్యంలో, డివిజన్ పరిధిలోని ఈ జన్మదిన వేడుకలు టీఎన్‌జీవోస్ కాలనీ, గౌలిదొడ్డి, మంజీరా డైమండ్ హైట్స్, అపర్ణ సైబర్ జోన్, నల్లగండ్ల విలేజ్, గోపనపల్లి, గోపనపల్లి తండా, కేశవ్ నగర్, ఖాజాగూడ, రాయదుర్గం, జీపీఆర్ఏ క్వార్టర్స్, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై ప్రజలు చూపిస్తున్న అపారమైన ప్రేమకు, నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలే తనకు శక్తి, ప్రేరణ అని పేర్కొంటూ, ప్రజల అవసరాలను తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా కొనసాగుతానని తెలిపారు. ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు,అభిమానులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు....

### శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ హాజరై బిక్షపతి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ భిక్షపతి యాదవ్‌కు దేవుడు మంచి ఆయుష్షు, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, ఓబీసీ రాష్ట్ర సమన్వయకర్త హరి కిషన్, రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు చంద్రమౌలి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గౌరవ్ సంఘీని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు




### సమితి సేవా కార్యక్రమాలను వివరించిన అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీని మంగళవారం సేవా సమితి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్బంగా గౌరవ సంఘికి మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సిద్దార్ధ్ పాల్కం, దినేష్, కాళి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD.**

O.S.No. 5415 OF 2025

BETWEEN:

1. Smt. Bharathi Amarlapudi,W/o. Late Amarlapudi Sanjeeva Rao, aged about 69 years, Occ: Housewife,
2. Amarlapudi Udaya Bhaskar, S/o. Late Amarlapudi Sanjeeva Rao, aged about 44 years, Occ: Business,
3. Amarlapudi Jayakar Babu,S/o. Late Amarlapudi Sanjeeva Rao, aged about 42 years, Occ: Private Employee,

All are R/o. H.No.17-1-39/T/68, Saraswathi Nagar, Saidabad, Hyderabad, Telangana. ...Plaintiffs

AND

1. The Tahsildar, Saidabad Mandal, Hyderabad District.
2. All Concerned. ...Defendants

NOTICE

To
ALL CONCERNED

Take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of Late Amarlapudi Sanjeeva Rao who died on 25.12.2018 leaving behind the plaintiffs as his legal heirs and the suit stands posted to 04.02.2026. If any person or persons having any objections or claims, he/they may appear before the above Court on 04.02.2026 at about 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(By order of the Court)
Sd/- **K.PAVAN KRISHNA**
**V.SUMANTH REDDY**
ADVOCATES
O/o.Flat No 303 Opp E seva lane
Sudham Bhadrakali Nilayam P&t
Colony Dilsuknagar, Hyderabad.
Cell: 9951204204.
Counsel for the Plaintiffs

COURT NOTICE

**IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-V ADDITIONAL JUDICIAL MAGISTR-TATE OF FIRST CLAS: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT LB NAGAR**

O.S.NO. 1400 OF 2025

Between:
Smt. SodagudiJessi Mercy Anand And 2 Others ...Plaintiffs

A N D

1. The Tahasildar, Ghatkesar Mandal Medchal-Malkajgiri District, Telangana State
2. All concerned ...Defendants

To
All Concerned ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed suit to declare the Plaintiffs as legal heirs of Late KondaveetiBabuSatyaSagar.

The Hon'ble Court posted the above case on Dt. 22.01.2026 at 10.30 AM for appearance and objections if any from person/s or from Third Parties who are concerned to the case, failing which the case will be heard and decided on merits.

// BY ORDER OF COURT //
**(T.UMADHAR RAO),**
**(K. RANGA RAO)**
**(J.VIVEK GOUD)**
ADVOCATES
H.No.1-87, First Floor,
rabhathnagar colony, Chaitanyapuri,
Hyderabad.
Phones:24042458(R)
9246342374 (Mobitel)
COUNSEL FOR PLAINTIFFS

**IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CUM 1ST ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS,MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

O.S.No. 1059 / 2025

BETWEEN:

1) Bodapatla Buchi Reddy
2) Bodapatla Laxma Reddy
3) Bodapatla Malla Reddy
4) Bodapatla Prabhakar Reddy, Late Bodapatla Bhupal Reddy S/o. B. Pandala Reddy, Represented by his legal heirs
5) Bodapatla Bharathi Reddy
6) Bodapatla Jyostna Reddy
7) Bodapatla Pranay Kumar

...Plaintiffs

AND

1) Tahsildar Keesara Mandal, Medchal Malkajgiri District.
2) All Concerned ... Defendants

To All concerned

Whereas the above-named plaintiffs have filed a suit to declare that the plaintiffs as legal heir of Deceased Bodapatla Somi Reddy S/o Bodapatla Buchi Reddy. The Registry of said court was pleased to register the suit as O.S.No.1059/2025 and the same stands posted on 22.01.2026.

Hence, if any person/s having any objections/ claims are hereby informed that you shall appear before the above Hon'ble Court on 22.01.2026 at 10.30 AM either in person or through your counsel, failing by which the court would proceed against you in your absence and matter would be heard ex-parte.

(By order of the Court)
**M.SRINIVAS,** Advocate,
H.No.1-9-381/149, Nagarjuna
Nagar Colony Road No3,
Kushaiguda, E.C.I.L post Hyderabad-500 062. Cell:8886322778.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: KUKATPALLY**

O.S. No. 302 of 2025

Between:
Manjula Yallamanchiliand Others
...Plaintiffs

AND

1] The Dy Commissioner G.H.M.C
2] All Concerned
3] The M.RO Serilingampally Mandal

...Defendants

To,
All Concerned

The General Public are hereby informed that Mrs Manjula Yalamanchili and 2 others have filed the suit seeking declaration as legal heirs of Late Sri Rajasekhar Yalamanchili. If any member of the general public has any objection with respect to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble Senior Civil Judge, Ranga Reddy District at Kukatpally on11-02-2026 at 10:30 AM and place their objections, if any. In absence thereof, the court shall proceed to decide the matter based on the material available on record.

//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/- **ASHISH KALE**
Advocate
Flat no.502, Lake Melody
Apartment, Rajbhavan Road,
Somajiguda, Hyderabad.

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తా

## వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో జిమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్కులో తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులతో మంజూరు చేయించి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాలనీ అబివృద్ధి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిలను కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు పోగుల రాంబాబు, రాజేందర్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, వెంకట నర్సింహ్మారెడ్డి, మూర్తి, వెంకటేష్‌గౌడ్, చక్రధర్, వైదేహినగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి వెంకయ్య, సభ్యులు ప్రకాష్, బాబు, వేణుగోపాల్, శ్రీనివాసులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చిలకలగూడా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌తో సమావేశమైన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గారిని కార్పొరేటర్ సామల హేమ కలిసి లేఖను అందించారు. డివిజన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయాలని లేఖలో తెలిపారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు నా వంతుగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే కాలేజీలలో లేదా పాఠశాలలో డ్రగ్స్ పై మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు నా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనుదీప్, ఎస్సై ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు శైలెందర్, జాకీర్, కృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు కనకదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన సీఐ సైదయ్య

## ★ఘనంగా సంకటహర చతుర్థి పూజలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జీహెచ్ఎంసీ జవహర్ నగర్ సర్కిల్ విఘ్నేశ్వర కాలనీలో కొలువుదీరిన శ్రీస్వయంభు కనకదుర్గ మల్లేశ్వరస్వామి దేవాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు శ్రీమాన్ శ్రీశ్రీముష్ణం హరిప్రసాదాచార్య (హరిస్వామి) ఆధ్వర్యంలో అభిషేకం, విశేష పూజ కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓ సైదయ్య ఆలయాన్ని సదర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. గణపతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం ప్రాంగణంలో కూర్చుని ఆలయం అభివృద్ధిపై కమిటి సభ్యులతో చర్చించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ..గణపతి, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ పారుపల్లి మల్లేష్‌చారి, కమిటి సభ్యులు సీఐ సైదయ్య, ఎస్సై రామ్‌నాయక్‌లకు శాలువ కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు ఎరుకుల వెంకటయ్య, గడ్డం గోపాల్, చింతల భిక్షపతి, కాలి రాజు, భిమిలి పవన్ కుమార్, కాలని ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి మేనేజర్ తో సమావేశమైన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ సీతాఫలమండిలోని జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అవుతున్న ఓవర్ ఫ్లో మరియు పాత వాటర్ లైన్ ఉన్న చోట కొత్త వాటర్ లైన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ బోగస్ పట్టాలను సృష్టించిన వారిపై ఎఫ్.ఐ.ఆర్.

## కేసు నమోదు-సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెండు పడకల గదుల ఇళ్ళకై ముగ్గురు వ్యక్తులు ఏకంగా బోగస్ పట్టా సర్టిఫికేట్లను సమర్పించిన విషయాన్ని పూర్తిగా పరిశీలించడం జరిగిందని,బోగస్ పట్టాలను సృష్టించిన వారిపై ఎఫ్.ఐ.ఆర్. కేసు నమోదు చేయించినట్లు సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చే రామచంద్రపురంలో కేటాయించిన ఫ్లాట్ చిరునామాలతో కూడిన పట్టాలతో బి.లక్ష్మి,బి.దీప ,బి.సుజాత అనే వారిపేరుమీద బోగస్ నకిలీ రెండు పడకల గదుల పట్టాలను గుర్తు తెలియని వ్యక్తులు సృష్టించడం జరిగిందని ఆయన చెప్పారు. పైన పేర్కొన్న పట్టాల్లో రిఫరె న్స్‌ద్వారా డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్‌ను తనిఖీ చేయగా, ఈ రిఫెరన్స్ నెంబగర్‌గల పట్టాలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గండి మైసమ్మ మండలంలో ఆర్డీవో సికింద్రాబాద్ డివిజన్ జారీ చేసిన రెండు పడకల గదుల ఫ్లాట్‌ను కేటాయించినట్లు ,పైన పేర్కొన్న మూడు పట్టాలను సికింద్రాబాద్ డివిజన్‌ద్వారా జారీ చేయలేదని ఆయన వివరించారు. హైదరాబాద్ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయని,వాటిలో సికింద్రాబాద్,హైదరాబాద్ డివిజన్లు అని,పైన పేర్కొన్న పట్టాల్లో హైదరాబాద్ ,సికింద్రాబాద్ డివిజన్,హైదరాబాద్ జిల్లా అనే నకిలీ స్టాంప్ ఉండడం గమనించడమైందన్నారు. దీని ఆధారంగా పైన తెలిపిన పట్టాలు నకిలీవంటూ పేర్కొనడం జరిగిందని, ఈ నకిలీ / బోగస్ పట్టా సర్టిఫికేట్‌ను సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ప్రత్యేకంగా రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వారిమీద ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేసినట్లు ఆర్డీవో పి. సాయిరాం తెలిపారు.

# మియాపూర్ బొల్లారం చౌరస్తా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ , జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బొల్లారం చౌరస్తా పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రోడ్డు లో ఉదయం, సాయంత్రం సమయంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంటుందని తెలిపారు. ఈ సమస్య వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సాఫీగా సాగే లా అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టాలని అధికారులకు సూచించారు.మియాపూర్ చౌరస్తా నుంచి బొల్లారం చౌరస్తా వరకు రోడ్డును ట్రాఫిక్ పోలీసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్, మూల మలుపులు, డివైడర్లు, యూ-టర్న్‌లు తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. బొల్లారం రోడ్ నియోజకవర్గాలకు వారధిగా మారి అత్యంత కీలకంగా ఉందని, నిత్యం వందలాది వాహనాలు రాకపోకలతో రద్దీగా మారుతోందని తెలిపారు.ట్రాఫిక్ స్తంభించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ శ్రీదేవి, ఏఈ ప్రశాంత్, సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్, నరేష్, వెంకటేష్,శివ ముదిరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అన్వర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ, నృత్యోత్సవం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రవళి ఆర్ట్స్ అకాడమీ ,నృత్యశిక్షణ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యోత్సవం త్యాగరాయగానసభలో నిర్వహించారు. డా.ఎం.పురుషోత్తమాచార్య రచించిన చతురాంగనా విలాసము, పరమ భక్తి సాగరము పుస్తసకాలను ఆవిష్కరించారు. వీరశివాజీ నృత్యనాటికను ప్రదర్శించారు. డా.దాసరి వెంకటరమణ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పుస్తకాలను ఆవిష్కరించారు. డా.శ్రీరంగాచార్య, శారదా ప్రసన్న, డా.సంగనభట్ల నరసయ్య, తడమకళ్ళరామచంద్రరావు, , జి.సత్యనారాయణ, అక్కినెపల్లి మురళీధరరావు, రవళి రమేశ్, డా.జి.శాంతకుమారి పాల్గొన్నారు. రవళిరమేశ్‌బాబు వ్యవస్థాపక కార్యదర్శి, నవ్యశ్రీ సందీప్ ప్రధానకార్యదర్శి ఈ వేడుకను నిర్వహించారు. నృత్యాంశాల్లో పాల్గొన్నవారుః వైష్ణవి, సాయిమేఘన, సాయి సృజన, భవాని, భవ్యశ్రీ, కృష్ణహేమ, శిరీష, ఐశ్వర్య తదితరులు నృత్యం సమ్మోహనంగా సాగింది.

# ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ ...: సీఐ.రాజశేఖర్ రెడ్డి

## సంక్రాంతి వేళ అప్రమత్తంగా ఉండాలి

## దొంగతనాల నివారణపై కెపిహెచ్బి పోలీసుల ప్రజాలకు విజ్ఞప్తి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ సీఐ రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు పోలీసులు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగ రోజుల్లో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని అవకాశంగా తీసుకుని దొంగతనాలకు పాల్పడే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పోలీసులు సూచించారు. ఇంట్లో లేదా హాస్టల్‌లో ఉన్న నగదు, బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. ఇంటి భద్రతకు సంబంధించి ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టమ్‌తో పాటు సెక్యూరిటీ అలారాలు, మోషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాళాలు బయటకు కనిపించకుండా కర్టెన్లు వాడాలని, ప్రధాన ద్వారంతో పాటు కిటికీల తలుపులు పూర్తిగా మూసివేయాలని సూచించారు. ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం దొంగలను భయపెట్టే చర్యగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు అమర్చుకుని వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలని తెలిపారు. వాహనాల విషయంలో కూడా జాగ్రత్తలు అవసరమని సూచించారు. వాహనాలను ఇంటి లేదా హాస్టల్ పార్కింగ్‌లోనే నిలిపి, చైన్ లాక్ లేదా సెంట్రల్ లాక్ సిస్టమ్ వినియోగించాలని, టూ వీలర్లకు జీపీఎస్ ట్రాకర్ అమర్చుకోవడం మరింత భద్రతనిస్తుందని చెప్పారు.

సోషల్ మీడియా వేదికగా తమ ప్రయాణ వివరాలను స్టేటస్‌లుగా పెట్టకూడదని, ఊరికి వెళ్తున్న విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే ఇరుగుపొరుగు వారిని ఇంటిపై ఒక కన్ను వేసి ఉంచమని కోరాలని, పేపర్ బాయ్ పాలు వేసేవారిని ముందుగానే రావద్దని తెలియజేయాలని సూచించారు.కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించినా లేదా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. స్వగ్రామాలకు వెళ్లే వారు ముందుగానే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్లాలని కూడా విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించగలమని, పై సూచనలు పాటిస్తే దొంగతనాలను సమర్థవంతంగా నివారించవచ్చని సీఐ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భవిష్యత్‌కు పెన్నిది : మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భవిష్యత్‌కు పెన్నిదిగా ఉంటుందని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన రూ.91,500 విలువగల సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ సర్కిల్ కు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గీతంను సందర్శించిన డీపీవీ విద్యార్థులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఐఐటీ హైదరాబాదు ప్రాంగణంలోని డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ఒక ఆసక్తికరమైన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. వాస్తుశిల్పం, డిజైన్ ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానదాయన పరిచయాన్ని అందించింది. పాఠశాల విద్యా విజ్ఞాన కార్యక్రమాలలో భాగంగా, డీఏవీలోని 10,11, 12 తరగతులకు చెందిన 58 మంది విద్యార్థులు, మరో ముగ్గురు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా, పలు ముఖాముఖి కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి గీతంలోని విద్యా వాతావరణం, సృజనాత్మక సంస్కృతిని వెల్లడించాయి. స్టూడియో ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, అంతర్ విభాగ విధానాలతో సహా ఆర్కిటెక్చరల్ విద్య యొక్క ప్రధాన అంశాలను ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థి రాయబారులు పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. శ్రుతి గాల్లి నిర్వహించిన మందాల కార్యశాల ఈ పర్యటనకే తలమానికంగా నిలిచింది. లయబద్ధమైన సంగీతం నేపథ్యంలో స్టూడియో వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల విద్యార్థులను నమూనా తయారీ, కూర్పు, దృశ్య వ్యక్తీకరణను అన్వేషించేలా ప్రోత్సహించింది. అదే సమయంలో అవగాహన,సృజనాత్మక వాతావరణాన్ని కూడా పెంపొందించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్. స్నిగ్ధా రాయ్, ఆర్. శృతి గాల్లి, విద్యార్థి రాయబారులు మౌన్య, వేదాంశ్ ఫెయిత్, అరిత్ర తదితరులు డీఏవీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ లో కెరీర్ అవకాశాలు, ప్రాంగణ జీవితం, సమస్యల పరిష్కారంలో సృజనాత్మకత యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. గీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, ముఖాముఖి సంభాషణలను డీఏవీ బృందం ప్రశంసించింది. ఆర్కిటెక్చర్, డిజైన్ లో కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి ఈ పర్యటన ప్రేరణను ఇచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :టిఆర్ఎస్ ( డి) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నగరంలో 33 జిల్లాల నుంచి తరలివచ్చిన నేతలతో పెద్ద ఎత్తున నిర్వహించారు . ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైజింగ్ తెలంగాణ అని కల్లబొల్లి మాటలు చెప్తుందని, తెలంగాణకు ఫుట్బాల్ ప్లేయర్ ను తీసుకొచ్చి రూ. 100 కోట్ల ఖర్చుపెట్టిందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ , రైతుబంధు రూ.15వేలు, మహిళలకు తులం బంగారం, రూ .2500 ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు , 30 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు , తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, ఆరోగ్యశ్రీ కార్డు , ఉచిత విద్య కల్పించడంలో విఫలమైందని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు , గోదావరి జలాలపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి ఇంటితో పాటు, అసెంబ్లీని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేడి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తోడేడి స్వరూప, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల మంజుష, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనందబాబు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుంటుక సంపత్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సిలివేరి ఇంద్ర గౌడ్, భద్రాచలం ఇంచార్జ్ తోడం సీత, పినపాక ఇంచార్జ్ యూకే జ్యోతి, పార్టీ ట్రెజరర్ బోడి కే శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం మారుతి, రాష్ట్ర కమిటీ సభ్యులు మందా లావణ్య, పోచబోయిన రేఖ, వల్లూరి శ్రీలత, మమత, కొత్తపల్లి శారద, అంజనీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం పోరాటం చేసిన ఏకేక కార్మిక సంఘం ఏఐటీయూసీ : మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారత దేశ స్వాసంత్రం రాకముందు నుండి కార్మికుల కోసం పోరాటం చేసిన ఏకేక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్ గుర్తు చేశారు. మంగళవారం జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. అనంతరం అధ్యక్షులు పొన్నకంటి దస్తగిరి, కార్యదర్శి నందుతో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. 1920లో ఏఐటీయూసీ ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి మొట్టమొదటి అధ్యక్షులు ప్రముఖ స్వసాంత్ర సమరయోధులు లాలా లజపత్ రాయ్, ఆయనతో పాటు అనేక మంది సోషలిస్టు పార్టీ నేతలు కలిసి ఏఐటీయూసీ స్థాపించారన్నారు. ప్రతి రోజు జెండా ఎజెండాలేని అనేక మంది కార్మికులపై దౌర్జన్యం చేస్తున్నారని అది సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ఏఐటీయూసీ ఎర్ర జెండా ముందు ఉంటుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా దోపిడీ దారులకు ఏఐటీయూసీ ఏచ్చరిక చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశి యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, ఆకుల రమేష్, చంద్రయ్య, నందు, మల్లేశం, శివ రెడ్డి, రవి,సురేష్, అశోక్ , లక్ష్మన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి నేతలు



కూకట్‌పల్లి మేజర్ న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజ కవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్య కర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్లను పార్టీ కార్యకర్తలతో పాటు ఓం శాంతి సభ్యులకు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని, వారి అంకితభావం వల్లే ప్రజల మధ్య బీజేపీ రోజురోజుకూ మరింత బలపడుతోందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేసే దిశగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేయా లని ఆయన పిలు పుని చ్చారు. ఈ కార్య క్రమంలో పలు వురు బీజేపీ నాయ కులు, కార్యకర్తలు, సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.



# కూల్ ఎవరెస్ట్ కంపెనీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్.వి. కృష్ణారెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ కంపెనీ అధినేత వెంకట రెడ్డి ప్రముఖ సినీ దర్శకులు ఎస్.వి. కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూల్ ఎవరెస్ట్ కంపెనీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్.వి. కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ కంపెనీ ఈ సంవత్సరం వ్యాపార పరంగా మరింత అభివృద్ధి సాధించి, మంచి లాభాలను అందుకోవాలని ఆకాంక్షించారు. నాణ్యతతో పాటు వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకున్న సంస్థగా కూల్ ఎవరెస్ట్ మరింత ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిధి పెరిగింది... బాధ్యత పెరగాలి...!

▶▶ ఉద్యోగులకు ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ సూచన

▶▶ జేఈఏ, టీజీవో, టీఎన్జీవో వింగ్ డైరీల ఆవిష్కరణ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్, టీజీవో, టీఎన్జీవో, టేబుల్ క్యాలెండర్లను ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వినియోగదారులు ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధి పెరిగిగిన నేపథ్యంలో.. జలమండలి పరిధి సైతం జిహెచ్ఎంసి విస్తీర్ణం వరకు పెరుగుతుందని, దానివల్ల బాధ్యత పెరుగుతుందని అన్నారు. దానికి అనుగుణంగా ఈ కొత్త సంవత్సరంలో కొత్త బాధ్యతలు నిర్వహించడానికి అందరూ సంసిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు ఉద్యోగులు గతేడాది వేసవిలో సమర్థంగా పనిచేశారని చెప్పారు. ఈ సారి సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ, జేఈఏ అధ్యక్షుడు రాజశేఖర్, టీజీవో జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్, జనరల్ సెక్రటరీ అజయ్ సింగ్, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరు ప్రాజెక్టులో పెద్దపూర్ నుంచి సింగపూర్ వరకు ఉన్న 1600 ఎంఎం డయా ఫేజ్ – 3 మెయిన్ పైప్‌లైన్‌లో భారీ లీకేజీలను అరికట్టడానికి అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు.

దీనితో పాటు, టిఎస్ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 132కేవీ కంది సబ్‌స్టేషన్ వద్ద పెద్దపూర్ ఫీడర్‌కు సంబంధించి ఏంఆర్ టి టెస్టింగ్, హాట్ లైన్ రిమార్క్స్ లతో పాటు సాధారణ నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. ఈ పనులు 08.01.2026, గురువారం ఉదయం 10 గంటల నుంచి 09.01.2026 శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు చేపడతారు.

కావున ఈ 18 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

1. ఓ అండ్ ఎం డివిజన్ 15 : మలేషియన్ టౌన్‌షిప్, మాదాపూర్, కొండాపూర్, డోయెన్స్ సెక్షన్, మాదాపూర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ().
2. ఓ అండ్ ఎం డివిజన్ 9 : భరత్ నగర్, మూసాపేట సెక్షన్, గాయత్రీ నగర్ సెక్షన్, బాలానగర్ సెక్షన్, కేపిహెచ్ బి కొంత భాగం, బాలాజీ నగర్ సెక్షన్ కొంత భాగం.
3. ఓ అండ్ ఎం డివిజన్ 6 : ఫతేనగర్.
4. ఓ అండ్ ఎం డివిజన్ 17 : గోపాల్ నగర్, హఫీజ్‌పేట్ సెక్షన్, మయూరి నగర్ మరియు మియాపూర్ సెక్షన్.
5. ఓ అండ్ ఎం డివిజన్ 22: ప్రగతినగర్ సెక్షన్, మరియు మైటాస్.
6. ట్రాన్స్‌మిషన్ డివిజన్ 2: బీహెచ్ఈఎల్ , ఎం ఐ జి – ? , రైల్ విహార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, చందానగర్.

కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

## వైదేహినగర్ నార్త్ కాలనీలో సీనియర్ సిటిజన్స్‌కు గుర్తింపు కార్డుల పంపిణీ

### వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ – వైదేహినగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైదేహినగర్ నార్త్ నందు జరిగిన సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని సీనియర్ సిటిజన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కార్డు అనేది 60 ఏళ్లు పై బడిన వారికి ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య సంరక్షణ రాయితీలు, ప్రయాణ తగ్గింపులు, బ్యాంకుల్లో ఎఫ్‌డిలపై అధిక వడ్డీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాధాన్యత సేవలు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. ఆధార్ కార్డుకు ప్రత్యమ్నాయంగా కూడా ఉపయోగపడుతుందన్నారు. దాదాపు 150 మంది సీనియర్ సిటిజన్లకు గుర్తింపు కార్డులు అందజేశారు. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డ అరవింద్‌రెడ్డి, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు జె.ఎల్.నారాయణ, నాగరాజు, శ్రీనివాస్, ఉపేందర్, రామనాథరెడ్డి, వెంకట నరసింహరెడ్డి, కృష్ణ, వేణుగోపాల్, ప్రభాకర్‌రావు, మూర్తి, నరసింహం, కోటేశ్వరయ్య, చక్రధర్‌రెడ్డి, వెంకటేష్, సీతామోహన్, నాగ్, వైదేహినగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామక్రిష్ణ, కార్యదర్శి వెంకయ్య, ఉపాధ్యక్షులు ఏ. వేణుగోపాల్, కోశాధికారి ప్రకాష్‌బాబు, సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ గాంధీ అండర్ 19 క్రికెట్ పోటీలు ప్రారంభం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ సిటీ ఆశయ లక్ష్యంతో, ఈసారి 19 వ అండర్ 19 రాజీవ్ గాంధీ 20 20 లీగ్ క్రికెట్ ఛాంపియన్షిప్ నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీ, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ వి హనుమంతరావు పేర్కొన్నారు. చదువుతోపాటు యువత ఆటల్లో కూడా తమ ప్రతిభను చాటాలని అప్పుడే మానసిక దృఢత్వం కూడా సమకూరుతుందని అన్నారు మంగళవారం ఎల్బీ స్టేడియం లోని ఫతే మైదాన్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలు ఈనెల 7 నుంచి 10 వరకు ఎల్బీ స్టేడియం, విజయానంద్ గ్రౌండ్, అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఉదయం 9 గంటలకు అంబర్పేట్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రాంతంలో ఉన్న గ్రౌండ్లో పోటీలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రీడల మంత్రి వాకాటి శ్రీహరి హాజరై క్రీడల ప్రారంభ ఉపన్యాసాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. 10న ఎల్బీ స్టేడియం లో జరిగే ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ముగింపు వేడుకలకు పాఠశాల విద్యార్థులను ప్రత్యేక బస్సులతో హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 10 టీంలు వివిధ రాష్ట్రాల నుంచి శ్రీలంక, కర్ణాటక, బీహార్ ,విదర్భ, చెన్నై, మహారాష్ట్ర, తెలంగాణ తదితరాల నుంచి పాల్గొంటున్నట్లుగా తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా మహిళలా జట్లు సైతం పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ సాదిక్ పాషా ,ప్రధాన కార్యదర్శి అమర్జిత్ సింగ్ , క్రికెట్ ఫెడరేషన్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శంభుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన–మిస్కినో కేలియే పథకాలకోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ–ఇలియాస్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన,రేవంత్ అన్న కా సహారా మిస్కినో కె లియే పథకాలకింద తెలంగాణ రాష్ట్ర మైనార్టీల ఆర్థిక సంస్థ,హైదరాబాద్‌ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకంలో ముస్లీం,సిక్కు,బౌద్ధ,జైన్,,పార్సీలకు చెందిన వారు ప్రభుత్వం వితంతువులు,విడాకులు తీసుకున్నవారు,అనాధ,అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి రూ.50వేలు అందిస్తుందన్నారు. అదేవిధంగా రేవంత్ అన్న కా సహారా మిస్కినో కె లియే పథకం కింద తెలంగాణ మైనార్టీల ఆర్థిక సంస్థ ఫకీర్/దూదేకుల/దుర్భల ముస్లీం కమ్యూనిటీ వారికి ,సభ్యులకు మోపెడ్‌లు,బైకులు,ఈ–బైకులను పంపిణీ చేయాలని ప్రతిపాదించిందన్నారు. పైన తెలిపిన రెండు పథకాలకింద ప్రయోజనాలను పొందడానికి టిజిఓబిఎంఎంఎస్ వెబ్ పోర్టల్‌లో తేది 5జనవరి,నుంచి 10వ తేదివరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ రీ ఓపెన్ చేయడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తున్నాం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి తోటి ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు హేమాజిల్లోజు సుదర్శన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న సీఎం ప్రజాస్వామ్యంలో అనుచితంగా మాట్లాడడం సరైనది కాదని ధ్వజమెత్తారు.సీఎం అండ చూసుకొని మంత్రి పొంగులేటి తనయుడు మొయినాబాద్ , పెద్ద మంగళారంలో 50 మంది గిరిజన మహిళలు నివసిస్తున్న గుడిసెలను తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇకనుంచైనా ముఖ్యమంత్రి .. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తోటి సహచరులతో మర్యాదపూర్వకంగా నడవాలని సూచించారు. లేదంటే ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆమె హెచ్చరించారు.

## అర్హులైన పిల్లలకు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుల స్వీకరణ–జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని 18 సంవత్సరాలలోపు పిల్లలకు స్పాన్సర్షిప్,ప్రత్యేక ఆర్థిక సహాయంకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులిద్దరిని కోల్పోయిన పిల్లలు,ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితుల పిల్లలు స్పాన్సర్షిప్ పథకంకింద దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకునే పిల్లలు తాము ఏ విభాగానికి చెందినవారో తెలిపి సంబంధిత పత్రాలు వాటి జిరాక్స్ కాపీలను (మరణ ధృవీకరణ పత్రం,ఆరోగ్య,వైద్య పత్రాలు,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,పాఠశాలనుంచి పొందిన బోనఫైడ్),పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి,కార్యాలయంలో లభించే దరఖాస్తు ఫారంతోపాటు సమర్పించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను బాలల పరిరక్షణ విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన పిల్లల జాబితాను నివేదికతోపాటు స్పాన్సర్షిప్ కమిటీకి సమర్పిస్తామన్నారు. ఆర్థిక సహాయం అందించడానికి కమిటీ మొత్తం 150 మంది పిల్లలను ఏంపిక చేస్తుందని,అర్హులైన వారికి ప్రతి నెల రూ 4,000లు ఇవ్వబడుతుందన్నారు.స్పాన్సర్షిప్ మొత్తం పిల్లల బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేయబడుతుందని,అర్హులు ఈ డబ్బును తల్లి లేదా సంరక్షకులద్వారా తీసుకోవచ్చున్నారు. సహాయం పొందుతున్నపిల్లల పరిస్థితిని తలుచుకున్న తర్వాత క మిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించి,జిల్లా కలెక్టర్‌కు నివేదికను సమర్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌లోని స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్,కలెక్టరేట్ ప్రాంగణం,లక్డికాపూల్,హైదరాబాద్ చిరునామాకు జనవరి,24వ తేదిలోపు తమ దరఖాస్తులను పంపాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఇంచార్జ్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ గారిని గంధం బాలకృష్ణ పృథ్వి, సత్యనారాయణలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ కి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్యాంకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ జన జాగృతి సైకిల్ యాత్ర




- ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వినాశకరమైన ఆలోచన
- భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తుంది
- జాతీయ ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుంది
- అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వినాశకరమైన ఆలోచన అని, కేంద్రంలోని ఫాసిస్ట్ మోదీ ప్రభుత్వం దీనిని వెంటనే విరమించుకోవాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబిఈఏ) జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు డిమాండ్ చేసారు. బ్యాంకుల ప్రైవేటీకరణ పౌరులకు కాదు, కార్పొరేట్‌లకు ప్రయోజనం చేకూరుస్తుందని,ఇది భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తూ జాతీయ ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందాం – దేశాన్ని రక్షించుకుందాం
అన్న నినాదంతో హైదరాబాద్ కెనరా బ్యాంకు ఉద్యోగి జి. ఉమామహేష్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్త జనజాగృతి సైకిల్ యాత్రను హైదరాబాద్, కోఠి, సెంట్రల్ బ్యాంకు వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఏపిటిబిఈఎఫ్) అధ్యక్షులు టి. రవీంద్రనాథ్ ఏఐబిఈఏ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బి.ఎస్. రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సాహసోపేతమైన అడుగు సామాన్యులకు బ్యాంకింగ్ సేవల ద్వారాలను తెరిచిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణ తరువాత పేద రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులు, రోజువారీ వేతనాల వారు, అణగారిన సమాజంలోని అన్ని వర్గాలు ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారని గుర్తు చేసారు. అదానీ, అంబానీల వంటి కార్పొరేట్లకు నమ్మకమైన మిత్రుడు ప్రధాని మోదీ కేవలం వారి లబ్ధి కోసమే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను ముందుకు నెడుతున్నాడని అన్నారు. కేవలం ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కష్టపడి సంపాదించిన ప్రజల పొదుపు భద్రంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వరంగ బ్యాంకుల బలోపేతం చేసి ఉద్యోగ భద్రతకు, ప్రజల నిధులకు ముప్పు వటిల్లకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రబుత్వానిదని తెలిపారు. లేకుంటే ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకునేందుకు ప్రజలను భాగస్వామ్యం చేసి భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమిస్తామని అయన హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త జనజాగృతి సైకిల్ యాత్ర విజయవంతం కావాలని బి.ఎస్. రాంబాబు ఆకాంక్షించారు. జనజాగృతి సైకిల్ యాత్రను ప్రారంభించిన టి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ప్రయోజనాలను చేకూర్చే ప్రభుత్వరంగ బ్యాంకులను బలోపేతం చేయడం బదులు వాటిని ప్రైవేటీకరించడం దుర్మార్గమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ విరమించుకొని వాటిని బలోపేతం చేయాలన్నారు. తగినంత ఉద్యోగ నియామకాలు జరిపి, మెరుగైన ప్రజా సేవలు అందించడానికి ఐదు రోజుల పని దినాలను ప్రవేశపెట్టాలని టి. రవీంద్రనాథ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏపిటిబిఈఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి. కృష్ణ రావు, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, పి. ఉదయ్ భాస్కర్, మధుసూదన్, అజయ్, సంయుక్త కార్యదర్శి నల్లపు రెడ్డి, ఏఐబిఓఏ సంయుక్త కార్యదర్శి బిఎన్ఆర్, నాయక్, ఏపిటిబిఈఎఫ్ నేతలు జానకిరామ్, నిహారిక, సాయి వాణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నందికంటి శ్రీధర్‌లకు శుభాకాంక్షలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 2026 నూతన సంవత్సరం ఆగమనం సందర్భంగా బీఆర్ఎ స్ మహిళలు నాయకురాళ్ళు అన్నమ్మ, విజయలక్ష్మి, స్వరూప,సూర్య,సువార్త, నీల తదితరులు మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని, అదే విధంగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత నందికంటి శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా విద్యార్థుల మాస్టర్ చెఫ్ కార్యక్రమం





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్‌సుఖ్‌నగర్‌లోని నారాయణ స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రత్యేక మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. వివిధ రకాల వంటకాలను స్వయంగా సిద్ధం చేస్తూ, రంగురంగుల ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు వంటల తయారీ విధానాలను వివరంగా వివరిస్తూ తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. సరైన పదార్థాల ఎంపిక, శుభ్రతా ప్రమాణాల పాటింపు, సమయపాలన వంటి అంశాలపై అవగాహన కలిగి ఉన్నట్టు చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ప్రాయోగిక జ్ఞానం పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే. కృష్ణవేణి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జట్టు భావన, స్వావలంబనను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు జీవన నైపుణ్యాలు కూడా పిల్లల భవిష్యత్తుకు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.ఎం. గోపాల్ రెడ్డి, ఏ.జి.ఎం. హేమాంబర్, ఆర్.ఐ. రవి ప్రసాద్ పాల్గొనగా, ఆర్ అండ్ డి హెడ్‌లు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రశంసించారు.

# యేసు బోధనలు నేటికీ ఆచరించదగిన సుత్రాలు..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యేసు బోధనలు నేటికీ ఆచరించదగిన సుత్రాలని పలువురు ఫాస్టర్లు అన్నారు. గాంధీనగర్ ఫాస్టార్స్ అసోసియేషన్ పర్యవేక్షణలో మంగళారం గాంధీనగర్ జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్లో ప్రభుత్వం ఆధ్వ ర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఫాస్టర్లు లేమానియాల్, కార్యదర్శి డేనియల్, సభ్యులు రాచంద్రరావు, బ్రూస్ తదితరులు ప్రసగించారు. యేసు బోధనలు ఆచరణీయం అన్నారు. శాంతియుతమైన నీతివంతమైన సమాజ నిర్మాణానికి మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెనేడి రాజు, గుర్రం శంకర్, అభిషేక్ కెనడీ,బీఆర్ఎస్ నాయకులు పాశం రవి, పున్న సత్యనారాయణ, మోజస్ ,దేవయ్యు, విఠల్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లులు మాల్, హైపర్ మార్కెట్‌లో భారీ సేల్

## 25 వేల వస్తువులపై 50 శాతం డిస్కౌంట్






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :లులు మాల్, లులు హైపర్ మార్కెట్ లో భారీ సేల్ జరగనుంది. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు లులు ఆన్ సేల్ నిర్వహిస్తున్నట్లు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ మేరకు మాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ 4 రోజుల పాటు వినియోగదారుల కోసం భారీ డిస్కౌంట్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ మాట్లాడుతూ.. ఈ సేల్ లో 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. 200 లకు పైగా బ్రాండ్లు ఈ మెగా సేల్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. ఫుడ్ కోర్టుతో పాటు మాల్ లోని ఇతర రిటైల్ స్టోర్లు సైతం ఇందులో పాల్గొంటున్నాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న షాప్ అండ్ విన్ కాంటెస్ట్ లో కనీసం రూ.1999 షాపింగ్ చేసిన వాళ్లు లక్కీ డ్రా ద్వారా కారు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. లులు హైపర్ మార్కెట్ లో గ్రాసరీస్, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు తదితర 25 వేలకు పైగా వస్తువులపై 50 శాతం తగ్గింపు అందిస్తున్నట్లు డీజీఎం విశాల్ కుమాల్, బైయింగ్ మేనేజర్ సఫరుద్దీన్ తెలిపారు. ఈ సంక్రాంతిని మరింత అద్భుతంగా జరుపుకోవడానికి ఈ ఆఫర్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ సేల్ సమయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు స్టోర్ ఓపెన్ ఉంటుందన్నారు. లులు హ్యాపినెస్ కస్టమర్లకు ఒక రోజు ముందుగానే సేల్ యాక్సెస్ ఉంటుందని మార్కెటింగ్ మేనేజర్ ఫణి పేర్కొన్నారు. ఇందులో లులు ఫ్యాషన్ స్టోర్, కనెక్ట్ లో షాపింగ్ చేసిన లక్కీ జంట బాలి ట్రిప్ కు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. అటు గేమ్స్ జోన్ ఫంటూరా లోనూ వెండింగ్, బౌలింగ్ తప్పా, మిగిలిన అన్ని గేమ్స్, రైడ్స్ పై 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు అసిస్టెంట్ మేనేజర్ సూర్యకాంత్ తెలిపారు. ఈ రోజు లులు మేనేజ్ మెంట్ సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. బంజారాహిల్స్ లోని బసవతారకం ఆసుపత్రి దగ్గర అన్నార్థులకు 600 కిలోల ఆహారాన్ని పంపిణీ చేశారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ని వారి కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం ఈఎస్ఆర్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

# జాగృత హైదరాబాద్- సురక్షిత హైదరాబాద్ ( సైబర్ సింబ ) సీఐ సైదులు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రధాన సమస్య సైబర్క్రైమ్. ఇంటర్నెట్ మరియు స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరగడంతో నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. కేవలం అవగాహన పెంచుకోవడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవచ్చు.

సైబర్ నేరాల రకాలు:

బ్యాంకు అధికారులుగా నటిస్తూ మీకు ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్లు లేదా ఈమెయిల్స్ పంపి మీ అకౌంట్ వివరాలు, ఓటిపి లేదా పాస్‌వర్డ్‌లను దొంగిలించడం.తక్కువ ధరకే వస్తువులు ఇస్తామని చెప్పి లేదా లాటరీ తగిలిందని నమ్మించి డబ్బులు వసూలు చేయడం.మీ పేరు, ఫోటోలు లేదా సోషల్ మీడియా ప్రొఫైల్‌ను కాపీ చేసి ఇతరులను మోసం చేయడం.సోషల్ మీడియాలో ఇతరులను కించపరచడం, వేధించడం లేదా అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, మీ కంప్యూటర్ లేదా మొబైల్‌లోకి వైరస్‌లను పంపి డేటాను లాక్ చేయడం మరియు దాన్ని అన్లాక్ చేయడానికి డబ్బు డిమాండ్ చేయడం,



నూతన సంవత్సరం శుభాకాంక్షల పేరుతో లింకు లేదా ఏపీకే ఫైలు పంపడం మొదలైన నేరాల బాధితులుగా ఉండకుండా. చిన్న చిన్న జాగ్రత్తలు ( బలమైన పాస్‌వర్డ్‌లను వాడకం. వేర్వేరు పాస్‌వర్డ్‌లు పెట్టుకోవడం. ఓటిపి, పిన్ లేదా సి వి వి నంబర్లను ఎవరికీ చెప్పకపోవడం,అపరిచిత వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేసి పేమెంట్స్ చేయక పోవటం, పబ్లిక్ వైఫై వాడుతున్నప్పుడు బ్యాంకింగ్ లావాదేవీలు చేయకపోవటం,మొబైల్ మరియు యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండటం ,నమ్మకం లేని వెబ్‌సైట్ల నుండి యాప్‌లను లేదా సాఫ్ట్‌వేర్‌లను డౌన్‌లోడ్ చేయక పోవటం) ఉత్తమమైనది. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండం, ఎన్.సి.ఆర్.పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండం లేదా వెంటనే మీ బ్యాంకుకు సమాచారం ఇచ్చి మీ కార్డులను లేదా అకౌంట్‌ను బ్లాక్ చేయించండం వంటి అనేక అంశాలపై గౌరవ హైదరాబాద్ సిపి శ్రీ సజ్జానార్ ఐపీఎస్ మరియు నార్త్ జోన్ డీసీపీ ఎస్. పెరుమాళ్ రస్మి ఐపీఎస్ గారి మార్గ నిర్దేశంతో బేగంపేట ఏసీపీ శ్రీ గోపాలకృష్ణ మూర్తి గారి సూచనతో జాగృత హైదరాబాద్- సురక్షిత హైదరాబాద్( సైబర్ సింబ ) కార్యక్రమాన్ని రాసుల్ పుర లోని ఇందిరమ్మ కాలనీ ప్రజలకు అలాగే యూనివర్సల్ ఎంటర్ ప్రైజేస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : కరూర్ నాట్యాంజలి, ఆరుద్ర దర్శన అంతర్జాతీయ నాట్యాంజలి ఉత్సవాలలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ కిరణ్మయి బోనాల శిష్యులు సంచలన కృష్ణ, సమ్మోహన కృష్ణ ఇరువురు వినాయకుడిని స్తుతిస్తూ రచించిన ఐదు రత్నాల వంటి శ్లోకాల సమాహారం గణేశ పంచరత్నం, హంసధ్వని, జతిస్వరం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. భారతీయ శాస్త్రీయ కూచిపూడి కళా రూపాన్ని పరిరక్షించడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు కిరణ్మయి బోనాల తెలిపారు. 17వ సంవత్సర ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో కవి డాక్టర్ఎలిపి రత్న ప్రసాద్‌కు ఘన సన్మానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి స్పిరిట్యువల్ సిటీ, సాయి బొమ్మిడాల నగర్, ఏటుకూరు హైవే, గుంటూరు అమరావతి నందు జనవరి 3 4 5 తేదీలలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి ఈ మహాసభలలో ప్రభుత్వ సిటి జూనియర్ కళాశాల, తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ తన కవితా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు. మహాసభలలో భాగంగా నాలుగవ తేదీన జాషువా వేదికపై జరిగిన తెలుగు తల్లికి సహస్ర కవిత నీరాజనం కవి సమ్మేళనంలో అక్షరమే ఓ కవిత రూపం అనే కవితను వినిపించి శ్రోతలను ఆకట్టుకున్నారు. ఆయనకు సభలలో విశేష ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా ఆయన సాహిత్య సేవలను గుర్తించి ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు ముమ్మారు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్, ముఖ్య సమన్వయకర్త పి రామచంద్ర రాజు, కార్యదర్శి చక్రవాదానుల రెడ్డప్ప దవేజీ, కల్లూరి వారి చేతుల మీదుగా సాలువా, ప్రశంసా పత్రం, మెడల్ తో ఘనంగా సన్మానించారు అందుకుగాను ప్రభుత్వ సిటి జూనియర్ కళాశాల, ప్రిన్సిపాల్ గారు సి అంజన్ కుమార్ గారు, డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ గారిని ఘుఅభినందించారు.

# చదువుల ఒత్తిడితో విద్యార్థుల బలవన్మరణాలు ఆందోళనకరం...

## సైబరాబాద్ పోలీసుల సూచనలు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ ,మేజర్ న్యూస్ : ఇటీవల గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న విద్యార్థి ఆత్మహత్య ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. చదువుల ఒత్తిడితో పరీక్షలే జీవితం అన్న భావన విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే తప్ప, మార్కులే భవిష్యత్తు కాదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు విద్యార్థులను డిప్రెషన్‌కు నెట్టేస్తున్నాయని, చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదని స్పష్టం చేశారు. కేవలం చదువే కాదు, పట్టుదల, కృషి, ఆసక్తి ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లల మార్కులకంటే వారి జీవితం అత్యంత ముఖ్యమని, పరీక్షల్లో విఫలమైనంత మాత్రాన అన్ని అవకాశాలు ముగిసిపోవని తెలిపారు. పిల్లల ఆసక్తిని బట్టి ప్రోత్సహించాలని, మానసిక సమస్యలు కనిపిస్తే నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. కేవలం చదువే కాదు విషయజ్ఞానం, కృషి, పట్టుదల, ప్యాషన్ ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టి, చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివిన అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడయ్యారని, పెద్దగా ఫార్మల్ విద్య లేకున్నా ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వారు ఎంతోమందిగా ఉన్నారని పేర్కొన్నారు. శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్ధికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్‌స్టన్ చర్చిల్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మహానుభావులు దీనికి ఉదాహరణలని తెలిపారు.ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయి, బతకడం కోసం, విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు నేడు యువతను డిప్రెషన్‌కు, ఆత్మహత్యల వైపుకు నడిపించడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు మనిషిని సంస్కరించే, జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదు అని స్పష్టం చేశారు.



జీవితంలో గెలుపుఓటములు సహజమని, ఓటమిని చూసి భయపడకుండా, అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. అన్న మాటను గుర్తు చేస్తూ, వాల్ట్ డిస్నీ, థామస్ ఆల్వా ఎడిసన్, అలెగ్జాండర్ గ్రాహం బెల్, రైట్ బ్రదర్స్, టెన్జింగ్ నార్గే వంటి మహానుభావులు అనేక ఓటముల తర్వాతే విజయం సాధించారని తెలిపారు. అపజయాల నుంచి పాఠాలు నేర్చుకుని బౌన్స్ బ్యాక్ కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

సైబరాబాద్ పోలీసుల సూచనలు.....

ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కు పలు సూచనలు చేశారు.పిల్లల మార్కులు, ర్యాంకులు కంటే వారి జీవితం అత్యంత ముఖ్యమని గుర్తించాలన్నారు. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి చేయడం మానసిక సమస్యలకు దారితీస్తుందని, పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం ముగిసిపోయిందని భావించకూడదని సూచించారు. పిల్లల ఆసక్తిని బట్టి ప్రోత్సహించాలని, డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తే వెంటనే సైకాలజిస్ట్‌ను సంప్రదించాలని తెలిపారు. రోజూ పిల్లలతో సమయం గడుపుతూ వారి సమస్యలను అర్థం చేసుకోవాలని, యోగా, వ్యాయామం, ధ్యానం, మోటివేషనల్ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సూచించారు.విద్యార్థుల్లో పరీక్షలతో పాటు జీవిత విలువలు పై అవగాహన కల్పిస్తే, ఓటమిని కూడా గెలుపుగా మలచుకునే విశ్వాసం కలుగుతుందని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

# నర్సారెడ్డి భూపతి రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ 129 డివిజన్, నిజాంపేట్ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం మాజీ టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఆశలు, ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నిండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ అధ్యక్షులు మారి సంతోష్, సురేందర్ రెడ్డి, ఎస్ వెంకటేష్, బి సాయికుమార్, గిరి, కుంచపు రమ, అన్నపూర్ణ, ఈశ్వరి, శోభ, రాధిక, జ్యోతి, భారతి , హసీనా తదితరులు పాల్గొన్నారు.



# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్ సాధించిన కేయా కొసరాజు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : నమెరిహ్ సురోటో మెమోరియల్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 లో మ్యాచ్ పాయింట్ క్రీడాకారిణి కేయ కోసరాజు అద్భుతమైన ఆటతో గోల్డ్ మెడల్ సాధించింది. అండర్ 13 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో కేయా కొసరాజు అత్యంత మెరుగైన ఆటతో అబ్బురపరిచింది. ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో గోపిచంద్ అకాడమీ క్రీడాకారిణి అధ్యా రెడ్డిపై గెలిచి అద్భుతమైన ఆటలో ప్రతిభ కనబరిచింది. క్వార్టర్ ఫైనల్ మాచ్ లో వేధిత రెడ్డి కాటుకూరిపై గెలిచింది. సెమి ఫైనల్ లో పేన్నెరు మాన్వితపై గెలిచి ఫైనల్స్ లో మాధాలస సాయి కొమెరల్లి పై అత్యధిక స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు ఏ జోన్ అకాడమీ ట్రోఫీ, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ ప్లేయర్స్ అశ్విని పొన్నప్ప, సుమిత్ రెడ్డి పాల్గొని కేయా కొసరాజు ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మ్యాచ్ పాయింట్ చైర్మన్ హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వేణు ముప్పాల మాట్లాడుతూ.. క్రీడాకారులు రోజుకి 6 నుండి 8 గంటలు ప్రాక్టీస్ చేస్తూ, సరైన నిద్ర, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ కోచ్ లు విక్రమ్, శివ, యశ్వంత్, ప్రకాష్, రమేష్, సిద్దారెడ్డి పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు అభినందనల వెల్లువ






దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం ఆయన పుట్టిన రోజు పర్వదినం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కలిసి శాలువాలు కప్పి, పూల మొక్కలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

# జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభను చాటిన కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ, సన్నద్ధత, ప్రతిభకు సమాన ప్రాధాన్యం ఇస్తూ కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విశేష విజయాలు సాధించారు. నిరంతర శిక్షణ, మానసిక ధైర్యం, పోటీ నైతికతతో కూడిన ప్రదర్శనలతో పలు ముఖ్యమైన క్రీడా మైలురాళ్లను ఈ సంస్థ అధిగమించింది.
ఈ విజయాల్లో భాగంగా, మొదటి సంవత్సరం బిబిఏ విద్యార్థి ధనుష్ శ్రీకాంత్ ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో స్థిరమైన ప్రదర్శనలతో ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుకు నామినేట్ కావడం విశేషం. అలాగే, బిబిఏ విద్యార్థి ఎం. వెంకట్ రామి రెడ్డి రాజస్థాన్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2025లో 800 మీటర్ల పరుగుపందెంలో స్వర్ణ పతకం సాధించాడు. మరోవైపు, మొగిలి వెంకట రామ్ రెడ్డి 2025లో జరిగిన 4వ దక్షిణాసియా సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 800 మీటర్ల ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకొని విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చాడు.
టెన్నిస్ విభాగంలోనూ కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు పాల్గొన్న సౌత్ జోన్ ఇంటర్-యూనివర్సిటీ టెన్నిస్ టోర్నమెంట్ 2025లో ప్రశంసనీయమైన ప్రదర్శన కనబరిచారు. నాకౌట్ విధానంలో జరిగిన ఈ పోటీల్లో కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌తో పాటు కేఎల్ విజయవాడ, కేఎల్హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌ల విద్యార్థులు కలిసి పోటీపడ్డారు.
మహిళల విభాగంలో మూడవ సంవత్సరం బిబిఏ విద్యార్థిని మురుగా సెరా అంజుమ్ కీలక పాత్ర పోషించగా, పురుషుల విభాగంలో మూడవ సంవత్సరం బిబిఏ విద్యార్థి నక్షిక్ రెడ్డి, రెండవ సంవత్సరం బిబిఏ విద్యార్థి ధీరజ్ రెడ్డి ప్రభావవంతమైన ఆటతో జట్టును ముందుకు నడిపించారు. వీరి సమిష్టి కృషి ఫలితంగా ఒక విజేత స్థానం, రెండు రన్నర్స్-అప్ స్థానాలు లభించాయి. ఈ ప్రదర్శనల ఆధారంగా ముగ్గురు విద్యార్థులు ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్సిటీ జట్టుకు, అలాగే ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2026కు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఇ.ఆర్. కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, "ఇంటర్-యూనివర్సిటీ స్థాయి విజయాలకు నిరంతర సాధన, క్రమశిక్షణ, మానసిక ధృఢత్వం అవసరం. మా విద్యార్థులు సాధించిన జాతీయ నామినేషన్లు, పతకాలు, జట్టు ఎంపికలువిద్యతో పాటు క్రీడల్లోనూ అత్యుత్తమత సాధించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి" అని అన్నారు. ఈ విజయాలు కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ క్రీడల పట్ల చూపుతున్న నిరంతర నిబద్ధతకు, సుసంపన్నమైన శిక్షణా విధానానికి నిదర్శనమని సంస్థ పేర్కొంది.

# 'జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి'- తెలంగాణకార్మిక సమాఖ్య



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ కార్మిక సమాఖ్య అధ్యక్షులు కలకోటి రామన్న ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలకోట మాట్లాడుతూ రాజకీయంగా ఎదగటం ఎంతో కష్టతరమైన విషయమని, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికార సాధన దిశగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు పారిశుద్ధ కార్మికులను రెగ్యులరైజ చేయాలని కోరారు. ప్రభుత్వ భూములను కార్మికులకు రాసి ఇవ్వాలని పట్టాలు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టోను అమలు చేయాలని, కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను,చట్టాలను తొలగించాలనికోరారు.బందెల యాదగిరి,నర్సింహా,సాయిలు,రాజు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : నాలుగో తరగతి ఉద్యోగ వ్యవస్థను నిర్వీర్యంచేసే ప్రయత్నం జరుగుతుందని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.దాస్యనాయక్ పేర్కొన్నారు. సుధీర్ఘకాలంగా కిందిస్థాయి ఉద్యోగాల భర్తీలు, పదోన్నతులు లేవని విమర్శించారు. వారసత్వం ఉద్యోగాలు రావడం లేదన్నారు. తెలంగాణ ఉద్యోగ భవన్ లో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యనాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో సుమారు 60 వేల పైగా నాలుగో తరగతి ఉద్యోగులు ఉండేవారని ప్రస్తుతం ఆ సంఖ్య 30 వేలకి తగ్గించేశారన్నారని వివరించారు. చాలా సంవత్సరాలుగా నాలుగో తరగతి ఉద్యోగుల నియమాకాలు జరగడం లేదన్నారు . పాలకుల నిర్లక్ష్య వైఖరికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. తమ పట్ల చిన్న చూపు ఏ మాత్రం తగదన్నారు. విధి నిర్వహణలో ఉండగానే చనిపోయిన ఉద్యోగులకు వారి పిల్లలకు వారసత్వం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేల సంఖ్యలో కిందిస్థాయి పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలన్నారు. ఏళ్లుగా పనిచేస్తున్న తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. జిల్లాల్లో సంఘ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం వెయ్యి గజాల చొప్పున స్థలాలు అధికారికంగా కేటాయించాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, నగర టీఎన్జీవో అధ్యక్షుడు కె.శ్రీకాంత్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాదర్బిన్ హసన్, సహాధ్యక్షుడు రాజేందర్, కోశాధికారి ధన్రాజ్, నగర అధ్యక్షుడు పి. లక్ష్మణ్ రావు, కార్యదర్శి అతిఖ్ మహమ్మద్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణవేణి, అంజమ్మ, మణిలా, పద్మ, భాగ్య, రేణుక, అనిత పలువురు పాల్గొన్నారు.

# మొక్క నాటిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ ఎన్ఎస్-ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల, కళానగర్ లలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం 5వ రోజులో భాగంగా మంగళవారం ప్రాథమిక పాఠశాల, హై స్కూల్ ఆవరణలో, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ బాబురావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురా యాదగిరమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ.యాదగిరి రెడ్డి, డా.ఎస్.శారదా దేవి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. భోజనానంతరం హయత్ నగర్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సంతోష్ హాజరై సైబర్ మోసాల గురించి వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ యువత ప్రధానంగా డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండి, డ్రగ్స్ జోలికి పోకుండా తమను తాము ఎలా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు....



**సమస్యలను పరిశీలించిన డీసీపీ ట్రాఫిక్ రంజన్ రతన్ కుమార్,ఏసీపీ ట్రాఫిక్ వెంకటయ్య**

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై బుధవారం డీసీపీ మేడ్చల్ ట్రాఫిక్ రంజన్ రతన్ కుమార్, ఏసీపీ ట్రాఫిక్ కూకట్‌పల్లి వెంకటయ్య, జీహెచ్ఎంసీ డీఈ శ్రీదేవి, మియాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ కలిసి మియాపూర్ చౌరస్తా, మియాపూర్ ఎక్స్ రోడ్ బస్ స్టాప్, మియాపూర్ మెట్రో పిల్లర్ నెంబర్ 600 యూ-టర్న్ ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యల పై,పలు సూచనలు చేశారు. వాహనాలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషితోనే మల్కాజిగిరి అభివృద్ధి

**-ఆర్ యుబీ ,ఆర్ యుబీ నిర్మాణం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చొరవతోనే -అసలు ఎంపీ ఈటల రాజేందర్ మల్కాజిగిరిలో పని చేస్తున్నారా...?**

**-ఎంపీ మల్కాజిగిరిలో చేసింది ఏంటి...? -ఏకే మురుగేష్ , మాజీ కార్పొరేటర్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతా ల్లో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్ యుబీ , ఆర్ ఓబీ తదితర రైల్వే సమస్యలను పరిష్కరించిన ఘనత మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కే దక్కు తుందని మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురుగేష్ మాట్లాడుతూ... మల్కాజిగిరి వాజ్ పేయి నగర్ లో ఆర్ యుబీ నిర్మాణ పనులు గత 10 ఏళ్ళ క్రితం ప్రారంభమై, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, ఎందుకు నత్తతో పోటీ పడుతుందని ప్రశ్నించారు. కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే ఉంది. ఎందుకు వాజ్ పేయి నగర్ లో ఆర్ యుబీ నిర్మాణ పనులు

పూర్తి చేయలేక పోయారని మల్కాజిగిరి ప్రజలకు సమాధానం చెప్పాలని మురుగేష్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తు న్నారని తెలిపారు. మల్కాజిగిరిలోని వాజ్ పేయి నగర్ , ఆర్ కె పురంలలో ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పిం చారని చెప్పారు. అంతకు ముందు సంబం ధించిన రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కుని వెళ్ళారని, సమస్యలపై ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి చర్చించారని, అందుకే ఈ పనులు ఇప్పుడు ప్రారంభమవుతున్నాయని ఈ క్రెడిట్ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిదేనని ఆయన స్పష్టం చేశారు. ఆర్ కె పురం (ఆర్ యు బి) ఫ్లైఓవర్, ఏఓసీ రోడ్లు అవి స్టేట్ గవర్నమెంట్ పరిధిలోకి వస్తుంది. ఈ అభివృద్ధి పనులులో అసలు ఎంపీ పాత్ర ఏమైనా ఉందా...? అని ఆయన ప్రశ్నించారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అసలు, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పని చేస్తున్నా రా..అసలు ఏనాడైనా పర్యటిస్తున్నారా..?

మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గం వదలి వేసి, మిగతా నియోజక వర్గాలలోని మండ లం, గ్రామాల్లో ఆయన తిరుగుతున్నారని విమర్శించారు. ఎంపీ ఈటెల రాజేందర్ మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గంలో ఎన్ని రైల్వే ప్రాజెక్టులు తెచ్చారు..? బోయిన్ పల్లి నుండి మేడ్చల్ వెళ్లే ఫ్లైఓవర్ అర్ ఓబీ నిర్మాణం నాలుగేళ్లయిన ఇప్పటికీ ఎందుకు పూర్తి కాలేదని అడిగారు. పిల్లర్లు వేసి అలాగే ఉన్నాయి దీని పరిస్థితి ఏమిటి..? అని ప్రశ్నించారు. ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్ ఇంత వరకు పూర్తి కాలేదు అది మీ బిజెపి ప్రభుత్వ మే చేపట్టింది కదా. ఇది మీ నియోజకవర్గం లోకి వస్తుంది కదా. ఎందుకు దీనిని పూర్తి చేయలేదు..? అని ఆయన ప్రశ్నించారు.ఎంపీ ఈటల రాజేందర్, మల్కాజిగిరిలోని

రైల్వే ప్రాజెక్టులు శాంక్షన్ చేయించడానికి స్టేట్ గవర్నమెంట్ నుంచి ఎన్ఓసీలు ఏమైనా తెప్పించారా...? అని ప్రశ్నించారు. గన్ రాక్ సబ్ స్టేషన్ జంక్షన్ ఎల్ఐసి బిల్డింగ్ వద్ద ఆర్టీసీ కాలనీ, సుభాష్ నగర్, బోరబండ కమ్యూనిటీ వెళ్లే మార్గాలకు ఒకవైపు ఆర్మీ ల్యాండ్ మరోవైపు ఎల్ఐసి ల్యాండ్ ఉంది. ఇది మీ పరిధిలోకి వస్తుంది సెంట్రల్ గవర్న మెంట్ అధికారులను ఒప్పించి చేయించ గలరా? అని అడిగారు. మీర్జాల్ గుడా రైల్వే స్థలంలో హిందూ దేవాలయాలు తీసివేయా లని నోటీసులు జారీ చేశారు వాటిని ఎంపీ ఏమైనా ఆపగలిగారా?. మీకు చేతనైతే డైరీ ఫార్మ్ ల్యాండ్, సఫిల్ గూడా ప్రక్కన ఉన్న ఆర్మీ ల్యాండ్, ఎస్పీ నగర్, రైల్వే క్వార్టర్స్ రైల్వే స్థలాలలో ఆట స్థలాల కోసం కేటా యించగలుగుతారా అని మురుగేష్ అడిగా రు. ఎంపీ లార్డ్స్ నిధులనుంచి తప్ప కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి అయినా తీసుకువచ్చి మల్కాజిగిరిలో ఎంపీ ఏమైనా అభివృద్ధి చేశాడా..? హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ కాంపౌండ్ వాల్ దగ్గరలో నివసిస్తున్న ప్రజలు ఇల్లు కట్టుకుంటామంటే కట్టుకొనివ్వకుండా ఎయిర్ ఫోర్స్ అధికారులు వేదిస్తున్నారు. కనీసం ఇది ఎంపీకు తెలుసా...? కేంద్ర ప్రభు త్వాన్ని ఒప్పించి పారడైజ్ నుండి మేడ్చల్ జేబీఎస్ నుండి శామీర్ పేట్ వరకు మెట్రో రైల్ ప్రాజెక్ నిర్మాణానికి నిధులు ఇప్పించ గలరా అని ప్రశ్నించారు. బీసీలకు 42% బిసి రిజర్వేషన్ బిల్లు గవర్నర్, కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది.ఎంపీ ఈటెల రాజేందర్ ఆ బిల్లుపై ఏనాడైనా కేంద్రంతో మాట్లాడారా...? పార్లమెంట్ లోఏనాడైనాగళం విప్పారా..? ఆ బిల్ పాస్ చేయించగలరా..? అని ప్రశ్నించా రు. మల్కాజ్గిరి నియోజకవర్గానికి ఒక్క నవోదయ స్కూలు తీసుకురా గలిగారా? గవర్నమెంట్ స్కూల్స్ ఎన్ని ఏం ప్యానల్ చేయించారని మురుగేష్ ప్రశ్నించారు.ఈ సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు ఉమాపతి, నర్సింగ్, ఈ.వెంకటేష్, ఎర్ర సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికి అక్రిడియేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకాలు వర్తింపచేయాలి

తెలంగాణ జర్నలిస్టుల సంఘాల జేఏసీ కో కన్వీనర్ సత్యంగౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ సోమవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జర్నలిస్ట్‌ల అందరికి సమానంగా అక్రిడిషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకాలు అమలు చేయాలని, అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ జీతాలు లేని సేవలు చేస్తున్న గుర్తింపే లేదని, ప్రభుత్వం నుండి ఏ పథకాలు లేకపోగా ఇచ్చే అక్రిడిషన్ కార్డులు కూడా రెండు సంవత్సరాలుగా జాప్యం చేయడం, తేదీలు వేసుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇన్ని సంవత్సరాలయినా గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే కోవలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్ట్ లను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల కన్వీనర్ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు.

# విఠోభా మరణం పట్ల మల్కాజిగిరిలో బీజేపీ నేతల ఘన నివాళి

**-మృతుడి కుటుంబానికి, రాంచందర్ రావు పరామర్శ -చింతకుంట విఠోభా మృతి బాధాకరం : ఎన్.రాంచంద్రరావు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన బీజేపీ సీనియర్ నేత చింత కుంట విఠోభా హఠాన్మరణం బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. మంగళవారం ఆయన, బీజేపీ నాయకులతో కలసి మల్కాజిగిరిలోని విఠోభా నివాసానికి వెళ్ళి , మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. అనంతరం రాంచందర్ రావు మాట్లాడుతూ తన కుమార్తెను చూడటానికి ఇటీవల అమెరికా వెళ్లి, అక్కడ గుండెపోటు రావడంతో విఠోబా మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బీజేపీ బలోపేతానికి విఠోభా చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఈ విషాద సమయంలో మీకు, బీజేపీ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. చింతకుంట విఠోభా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నానని రాంచందర్ రావు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారిలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, సీనియర్ నేత మాజీ కౌన్సిలర్ డాక్టర్ నర్సింహ గౌడ్, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, గోపాల కృష్ణ యాదవ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ బక్క నాగరాజు తదితరులు ఉన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం అవగాహన ర్యాలీలో గాంధీ సూపరింటెండ్ డాక్టర్ వాణి




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నేత్రవైద్య విభాగం వారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, రోగులకు, సహాయకులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అవగాహన ర్యాలీలో గాంధీ సూపరింటెండ్ డాక్టర్ వాణి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంధులకోసం ప్రత్యేక లిపిని తయారు చేసిన బ్రెయిలీ నిబద్ధతను మనంకూడా అలవరచుకోవాలని తెలిపారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రన్సిపల్ ఇందిర మాట్లాడుతూ అంధులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారికి అండగా నిలబడడం మన సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ రవి శేఖర్ రావు, డాక్టర్ శేషాద్రి, డా. దీపక్ రెడ్డి, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు బాలకృష్ణమ్మ ఆశయాలను కొనసాగిస్తాం :టీఆర్ టీఎఫ్ నేతల

చార్మినార్, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ లోకపు ప్రాతఃస్మరణీయులు, టీఆర్ టీఎఫ్ వ్యవస్థాపకుడు, మాజీ శాసనమండలి సభ్యులు దివంగత మార్పు బాలకృష్ణమ్మ వర్థంతి కార్యక్రమం మంగళవారం హైదరాబాద్ నగరంలోని శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగింది.మంగళవారం నాడు మార్పు బాల కృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీఆర్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిన మార్పు బాలకృష్ణమ్మ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. మార్పు బాలకృష్ణమ్మ శాసనమండలి సభ్యులుగా శాసనమండలిలో సంఘాన్ని ఉద్యమ పోరాటాలలో సమన్వయం చేసిన విదానాన్ని, వారి ఉద్యమ చాతుర్యాన్ని వివరించారు. విద్యా వ్యవస్థ విద్యార్థులను భవిష్యత్తు దేశ పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ఉండాలని కోరారు. టీఆర్ టీఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్ మాట్లాడుతూ బాలకృష్ణమ్మ భౌతికంగా లేనిలోటు ఉపాధ్యాయ ఉద్యమంలో నేటికీ తీర్చలేనిదిగానే మిగిలిందని, ఆయన నడిచిన, నడిపించిన తోవలోనే లేడు టీఆర్ టీఎఫ్ నాయకత్వం నడుస్తోందని అన్నారు.

## ఈ నెల 8న హయత్ నగర్ లో ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59 నూతన శాఖ హయత్ నగర్ లో గురువారం మాజీ చైర్మన్ మనం ఆంజనేయు ప్రారంభిస్తారని చైర్మన్ జె వి సత్యనారాయణ మూర్తి మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార రంగంలో ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ దక్షణ దేశంలోనే నెంబర్ 2 స్థానంలో ఉందని తమ సంస్థ ను 110 ఏండ్ల క్రితం స్థాపించామని రూ.8,500 కోట్ల టర్నోవర్ కలిగి ఉందని పేర్కొన్నారు. గోల్డ్ లోన్లు, యమ్ ఎస్ఈ లోన్లు, లాకర్ సదుపాయా కలవని తెలిపారు. వినియోదారుడి 24 గంట సేవ అందించడమే మా బ్యాంక్ ప్రధాన ఉదేశ్యం అని తెలిపారు. రాబోయే రోజులలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని శాఖ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జొన్నలగడ్డ ప్రసాద్, చిన్న కోటేశ్వర్ రావు, పెద్ది ప్రసాద్, అవని ప్రసాద్ వెంకట దుర్గ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో చేరాల నారాయణకు ఘన సత్కారం

**-తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చేరాల నారాయణ**

**-కలయిక ఫౌండేషన్ చైర్మన్, జన అధికార సమితి, బి ఐ సి సి ఐ అధ్యక్షులు, సేవలందిస్తున్న చేరాల నారాయణ**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ మూడవ తెలుగు మహాసభల్లో జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ కు ఘనంగా సత్కరించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ వేడుకల్లో భాగంగా చేరాల నారాయణతో పాటు పలువురు తెలుగు మహాసభలకు హాజరయ్యారు. కలయిక ఫౌండేషన్ చైర్మన్, బి ఐ సి సి ఐ అధ్యక్షులు, జన అధికార సమితి అధ్యక్షులుగా కొనసాగుతున్న తెలుగు భాష కోసం విదేశాల్లో సైతం పలు కార్యక్రమాలు నిర్వహించి తెలుగువారిని ప్రోత్సహించడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ప్రపంచ తెలుగు మహాసభలకు చేరాల నారాయణ హాజరయ్యారు. సన్మానం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష అమృతం లాంటిదని తెలుగు భాషను ప్రతి ఒక్కరు నేర్చుకుంటూనే ఇతర భాషలపై దృష్టి సారించాలని సూచించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం తాను ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నానని తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశోధనకు ఎంపిక!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డీడీకాలనీ నారాయణ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పరిశోధనకు ఎంపిక య్యారు. 20మంది విద్యార్థులు 2గ్రూపులుగా పరిశోధన చేస్తారు. స్పేస్, అస్ట్రాయిడ్ పై పరిశోధనలు చేస్తారు ఈ విద్యార్థులు. జాతీయ స్థాయిలో విద్యార్థులు ఎంపిక కావడం పట్ల నారాయణ విద్యాసంస్థల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరిశోధన ఉపయుక్తం అవుతుందని ఫ్యాకల్టీ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎస్ . సవిత, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, ప్రసన్న ,మల్లికార్జున్‌రెడ్డి, కే.గోపాల్‌రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులను అభినందించారు. తమ విజయానికి దోహపడిన ఫ్యాకల్టీకి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులను అభినందించిన వారిలో కో ఆర్డినేటర్లు ఆజాద్,రాధిక, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.